క్లుప్తంగా

డ్రైవర్లంతా నిబంధనలు పాటించాల్సిందే



నందిగామ: డ్రైవింగ్‌పై శిక్షణ పొందేవారు తప్పని సరిగా రహదారి భద్రతకు సంబంధించిన నిబంధనలు పాటించాలని ఆర్టీవో ఎం. పద్మావతి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మునగచర్ల సమీపంలో పీఎస్‌సి బోస్ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ పొందుతున్నవారికి రహదారి భద్రతపై బుధవారం ప్రత్యేక అవగాహన కల్పించారు. ఎంవీఐ రాజు, డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ షేక్ సుభాని పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి ఘనసత్కారం



జయంతి(వీరులపాడు): మండలంలోని జయంతి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేసిన కొనతం సుబ్బారావును ఎంపీపీ కోటేరు లక్ష్మి, ఎంఈవో ఆదూరి వెంకటరత్నం, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం కొనతం సుబ్బారావు సేవలను కొనియాడారు. సర్పంచి మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పల కృష్ణారెడ్డి, మారపాక శ్రీనివాసరావు, సాంబిరెడ్డి, అమర్లపూడి బేబి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు 'వట్టికొండ'

వీరులపాడు: గ్రామాభివృద్ధికి నిస్వార్థ సేవలందించిన కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరరావును నేటి యువతకు ఆదర్శప్రాయులని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పేర్కొన్నారు. వీరులపాడులో వట్టికొండ నాగేశ్వరరావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కుమారుడు వట్టికొండ చంద్ర మోహన్‌తో కలిసి బుధవారం ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. చుండూరు సుబ్బారావు, మందూరి ప్రకాశరావు, షేక్ సుభాని, వాసిరెడ్డి రాధాకృష్ణ, ఆర్. పిచ్చయ్య, చాట్ల రవి, కోదండ రామయ్య, చావా శివాజీ, చావా ప్రసాద్, గుల్‌అహ్మద్, వాసిరెడ్డి నరసింహారావు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నందిగామ: మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హనీష్ హెచ్చరించారు. పట్టణంలోని గాంధీసెంటర్‌లో బుధవారం సాయంత్రం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలను నడుపుతున్న పలువురు మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు అవగాహన



కంచికచర్ల : ఆటోడ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని నందిగామ రూరల్ సర్కిల్ సీఐ పీ చంద్రశేఖర్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ ఆటోలో ప్రయాణికులు ఇబ్బందిపడేలా ప్రవర్తించే ఆటోడ్రైవర్లపై కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ హైమావతి, ఏఎస్ఐ మంగ్యా నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి



నందిగామ టౌన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన రావు సూచించారు. మండలంలోని పల్లగిరి సమీపంలోని మరియనివాస్ పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్ డేను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ క్రీడల్లో రాణించేవారికి ఉద్యోగావకాశాలలో సైతం ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఆయా పోటీల విజేతలకు బహుమతులు అందజేసి, అభినందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యే జగన్‌మోహనరావును ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో సర్పంచి చాగంటి రవి కిరణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయాలు సంక్షేమ వారధులు



దబ్బాకుపల్లిలో సచివాలయం భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



బూదవాడలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న విప్ ఉదయభాను



పేటలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న విప్ ఉదయభాను, రాఘవేంద్ర తదితరులు

ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

దబ్బాకుపల్లి(వత్సవాయి): గ్రామ సచివాలయాలు సంక్షేమ వారధులుగా పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. దబ్బాకుపల్లిలో రూ.80లక్షలతో నిర్మించిన గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రం, మల్టీపర్పస్ గొడౌన్‌ను, గ్రామంలోని జగనన్న కాలనీలో రూ.68లక్షలతో ఏర్పాటు చేసిన ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు, 11కేవీ విద్యుత్ లైన్‌ను, ఎల్‌టీ లైన్, వీధిదీపాలను ఆయన ప్రారంభించారు.అనంతరం జగనన్న కాలనీలోని సయ్యద్ ఖాసీంబాబు, గుర్రం శ్రీనివాసరావు, భట్టు వెంకటేశ్వర్లు, నూకల తిరపతిరావు గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొనగా, సొంతింటి కలను నెరవేర్చారంటూ లబ్ధిదారులు విప్ ఉదయభానుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో సంక్షేమ పథకాలు అందాలంటే కాళ్లరిగేలా మండల కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చేందని గుర్తుచేశారు. నేడు అర్హత ఉంటే నేరుగా సచివాలయాల వద్దకు వెళ్లి దరఖాస్తులు చేసుకుంటే వలంటీర్ ద్వారా ఆయా పథకాలు ఇంగిటనే అందిస్తున్న వైనాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందిస్తున్న ప్రభుత్వాన్ని మరలా ఆశీర్వదించాలని కోరారు. జగనన్న కాలనీలు ఊర్లుగా మారుతున్నాయన్నారు. కాలనీల్లో మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వివరించారు. ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, సర్పంచ్ కొట్టె నగేష్, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకరరావు, జిల్లా ఆహారసలహా మండలి సభ్యులు సయ్యద్‌బాబు, ఏఎంసీ డైరెక్టర్ పండగ శ్రీను, ఉప సర్పంచి జాల కృష్ణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రజ్‌హుస్సేన్, చెంబేటి రాజేష్, వడుగు సునీల్, దారెల్లి శ్రీను, కొంగర కనకారావు పాల్గొన్నారు.

బూదవాడలో రూ.1.03కోట్ల పనుల ప్రారంభోత్సవాలు ..

బూదవాడ(జగ్గయ్యపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. బుధవాడలో రూ.1.03 కోట్లతో నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, గోడౌన్‌ను బుధవారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు మరింత చేరువయ్యాయన్నారు. డీపీవో జయచంద్ర, ఎంపీడీవో రమేష్‌బాబు, పంచాయతీ రాజ్ ఏఈ కిరణ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కన్వీనర్ భూపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ చలమల శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఏడీ భవానీ, పారిశ్రామికవేత్త మట్టా ప్రతాప్‌రెడ్డి, నాయకులు పరిటాల వెంకటేశ్వర్లు, రామిశెట్టి భద్రాచలం, గడ్డం శ్రీనివాసరావు, బాల్యా నాయక్, బూడిద నరసింహారావు, రామారావు, సైదా, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ ప్రారంభం..

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయాన్ని నూతన హంగులతో ఆధునీకరించడం హర్షణీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో రూ.17లక్షల వ్యయంతో ఆధునీకరించిన పరిపాలనా విభాగం(అడ్మినిస్ట్రేషన్ బ్లాక్)ను ఎమ్మెల్యే ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్‌తో కలసి బుధవారం ఆయన ప్రారంభించారు. వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, కమిషనర్ నాగమల్లేశ్వరరావు, కౌన్సిలర్లు, డీఈఈ, ఏఈలు శివకోటేశ్వరరావు, హనుమంతరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు

- పలువురు మున్సిపల్ ఉద్యోగులకు చైర్మన్ హెచ్చరిక
- పౌరసేవల్లో జాప్యం తగదని హితవు



మాట్లాడుతున్న చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట అర్బన్: బాధ్యతాయుతంగా పనిచేయకుండా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవరించే మున్సిపల్ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర హెచ్చరించారు. ఇకనైనా పనితీరు మార్చుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో చైర్మన్ రాఘవేంద్ర అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో అనేకమంది ఉద్యోగులు, సిబ్బంది డ్యూటీకి వచ్చి సంతకం చేసి బయటకు వెళ్లిపోతున్నారని, అటువంటి వారిపై డీఎంఏకు ఫిర్యాదు చేస్తామన్నారు. స్టాఫ్ మూవ్‌మెంట్ రిజిస్టర్ ఎందుకు మెయిన్‌టెయిన్ చేయడం లేదని కమిషనర్‌ను ప్రశ్నించారు.ఆయా ఫైళ్ల క్లియరెన్స్‌ను పలువురు సిబ్బంది సకాలంలో చేయకపోతుండటంతో కౌన్సిల్‌కు చెడ్డపేరు వస్తుందన్నారు. ఇకనైనా పనితీరు మార్చుకోనివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలియంపేట, పద్మావతి నగర్‌లోని 130మందికి ఇళ్లపట్టాల మంజూరుకు కృషిచేస్తున్న విప్ ఉదయభానుకు కౌన్సిల్ కృతజ్ఞతలు తెలియజేశారు. పారిశుద్ధ్య సమస్య, ఫాగింగ్ మిషన్ల రిపేర్లపై మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ ప్రశ్నించగా, వేసవిలోపే మంచినీటి పైపులైన్ల లీకేజీలు అరికట్టాలని కౌన్సిలర్లు వట్టెం మనోహర్, కొలగాని రాము కోరారు. 31వ వార్డులో పారిశుద్ధ్యం, కుళాయిలు, వీధిదీపాల సమస్యపై కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు మున్సిపల్ సిబ్బంది పనితీరును ప్రశ్నించారు. వైస్ చైర్మన్ షేక్ హఫీజున్నీసా, ప్రతిపక్ష సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి, సైదేశ్వరరావు, వెంకట్ ,ఇర్రి నరసింహారావు, కంచేటి గీతారాణి, కర్ల శాంతకుమారి, అలేఖ్య, సంధ్యారాణి ఆయా సమస్యలను ప్రస్తావించారు. ఆయా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. ఏజెండాలోని రెండు మినహా మిగిలిన 41అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కమిషనర్ నాగమల్లేశ్వరరావు, 8వవార్డు కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

వలంటీర్లతో సమీక్ష

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలోని వలంటీర్ల వ్యవస్థ వైపు దేశమంతా చూస్తుండటం మనకు గర్వకారణమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు, 8వ వార్డు కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్ తెలిపారు. పట్టణంలోని 8వ వార్డు తొర్రగుంటపాలెం సచివాలయ వలంటీర్లతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. వలంటీర్లకు సమస్యలు ఏమైనా ఉంటే తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. కౌన్సిలర్ పూసల పుల్లారావు, సచివాలయ కన్వీనర్ కాసర్ల బాల స్వామి, నాయకులు పాటి సాంబ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై ఆర్డీవో సమీక్ష

నందిగామ: ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో పి.సాయిబాబు సూచించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఆయన సెక్టార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సెక్టార్, పోలీస్ అధికారులతో నియోజకవర్గ పరిధిలోని 222 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి చర్చించారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో పరిస్థితులపై ఆరా తీశారు. సమావేశంలో రెవెన్యూ, పోలీస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో పి.సాయిబాబు

దేశంలోనే ఆదర్శవంతమైన పాలన

జగ్గయ్యపేట అర్బన్: గ్రామ, వార్డు సచివాలయాలు..వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తోందని ఎమ్మెల్యే, విప్ సామినేని ఉదయభాను కొనియాడారు. పట్టణంలోని 26వార్డులోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం, ఇందిరాకాలనీ తదితర ప్రాంతాల్లో బుధవారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల అమలుతీరును అడిగితెలుసుకున్నారు. ఇందిరాకాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువనాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, కౌన్సిలర్ పాకలపాటి సుందరమ్మ డేవిడ్, మాజీకౌన్సిలర్ గెంటేల భాగ్యలక్ష్మి, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, పార్టీ ఎస్టీ, కార్మిక విభాగాల అధ్యక్షులు బద్దూనాయక్, గోగుల వెంకయ్య, నాయకులు కాశి కిషోర్, దువ్వల రామకృష్ణ, అల్లూరి భాస్కరరావు, సోమవరపు బాబు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, అధికారులు పాల్గొన్నారు.



ఇందిరాకాలనీవాసులతో మాట్లాడుతున్న విప్ సామినేని ఉదయభాను

అమ్మవారిని దర్శించుకున్న మైలవరం ఎమ్మెల్యే

పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మవారిని బుధవారం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కుటుంబసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ అధికారులు వారిని అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు. ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తిరుమలగిరి(జగ్గయ్యపేట): గ్రామంలోనివాల్మీకోద్భవ వెంకటేశ్వరస్వామి వారిని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దంపతులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ భరద్వాజ్ వారికి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న మాజీ కేంద్రమంత్రి

గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ వారిని ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌కు చెందిన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.



పెండ్యాలలో సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహన్‌రావు

ప్రజలంతా వైఎస్సార్ సీపీ వైపే

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

పెండ్యాల, వేములపల్లి(కంచికచర్ల) : కుల, మత, పార్టీలతీతంగా అర్హతే ప్రామాణికంగా అగ్రవర్ణ పేదలకు సైతం సంక్షేమ పథకాలు అందజేస్తూ అందరి సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నందున, ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వైపే మొగ్గుచూపుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు తెలిపారు. ప్రజల్లో కనిపిస్తున్న ఆదరణే అందుకు నిదర్శనమని చెప్పారు. మండలంలోని పెండ్యాల, వేములపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. వారి బాగోగులు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఎమ్మెల్యే ఆరా తీయగా, అర్హతే ప్రామాణికంగా అన్ని పథకాలు అందుతున్నాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంతోషం, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని వివరించారు. ఇటువంటి తిరిగి మళ్లీ అధికారంలోకి రావాలని అందరూ సీఎంను ఆశీర్వదిస్తున్నారని వివరించారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు షేక్ బడేహజరత్, మాజీ సర్పంచి షేక్ ఖాజాపాషా, నాయకులు షేక్ పీర్‌సామియా, నిస్సార్‌పాషా, ఉయ్యూరు మల్లారెడ్డి, వెంకటరెరెడ్డి, షేక్ చాన్‌బహదూర్, వీఆర్వోలు ఎస్‌వీ రామారావు, కార్యదర్శులు వనీత, సుబ్రహ్మణ్యం సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రూ.40లక్షలతో మౌలిక వసతులు..

కంచికచర్ల : గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తగిన నిధులు కేటాయిస్తున్నారని, ఆనిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు సూచించారు. మండలంలోని గండేపల్లి, గొట్టుముక్కల గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల రెండు గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం సమయంలో వచ్చిన ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తక్షణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఒక్కో గ్రామానికి రూ.20లక్షలు కేటాయించిందని, ఈ నిధులతో గ్రామస్తులకు తగిన మౌలికవసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో గండేపల్లి సర్పంచి బొక్కా రవికుమార్, ఉప సర్పంచి బెల్లంకొండ సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు ఆలోకం శ్రీనివాసరావు, మట్టా శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీ సభ్యులు గుదే అక్కారావు, తంగెళ్లమూడి రామారావు, మంగలపూడి కోటిబాబు, సన్నీ, సంగం దేవరాజు, తలమాల కిషోర్, గడుపూడి సత్యనారాయణ, వేల్పుల రమేష్, కోదాటి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు జిల్లేపల్లి రత్నాకర్, సుబ్రహ్మణ్యం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గండేపల్లి సమీక్ష సమావేశంలో అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

రోడ్డు పనుల పరిశీలన

వేమవరం(వత్సవాయి): వేమవరం-పెనుగంచిప్రోలు రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సూచించారు. రోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయభాను మాట్లాడుతూ మూడు కిలోమీటర్ల మేర నిర్మాణం చేస్తున్న రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆదేశించారు. పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపూడి గాంధీ, వూట్ల నాగేశ్వరరావు, సామినేని లక్ష్మీనారాయణ ఉన్నారు.